


# ఈకాలం

THE HONEST TELUGU DAILY




శుక్రవారం 27-02-2026 | పేజీలు : 4 | వెల రు : 2/- | సంపుటి : 1 సంచిక :119 | ప్రచురణ: తెలంగాణ | ఎడిటర్ : దేవేందర్ నూకల

## త్వరలో భారత్ - ఇజ్రాయెల్ స్వేచ్ఛా

# వాణిజ్య ఒప్పందం

- ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహూతో భారత ప్రధాని మోడీ భేటీ - ఇరు దేశాల నడుమ ద్వైపాక్షిక చర్చలు, తుదిరూపును తీసుకునేలా చర్యలు - రక్షణ రంగంలో సరికొత్త దిశను చూపిస్తుందనే ఆశాభావం - ఇరు దేశాల అధ్యక్షులు మీడియాతో ముఖాముఖి



భారత్ - ఇజ్రాయెల్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్టీఏ) త్వరలోనే తుదిరూపును తీసుకుంటుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ వెల్లడించారు. ఈ డీల్ ఇరుదేశాలకూ ప్రయోజనకరంగా ఉంటుందని ఆయన తెలిపారు. ఇజ్రాయెల్లో భారతదేశ యూపీఐను వినియోగంలోకి తేవడంపైనా ఒక ఒప్పందాన్ని కుదుర్చుకోబోతున్నామని చెప్పారు. పౌర అణు ఇంధనం, అంతరిక్ష విభాగాల్లోనూ భారత్, ఇజ్రాయెల్ కలిసి పనిచేస్తాయన్నారు.

## ఆకలినైనా సహిస్తాం

# ఆధిపత్యాన్ని ఒప్పుకోం



మిగతాది 2లో

- కాకతీయుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాడిన ఘతన సమక్క, సారక్కలది
- గ్రూప్ 1, 2 అధికారుల శిక్షణా శిబిరంలో సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు టీజీపీఎస్సీ ప్రక్షాళన చేశామని స్పష్టీకరణ

తెలంగాణ ప్రజలు ఆకలినైనా సహిస్తారు కానీ ఆధిపత్యాన్ని స్వీకరించరని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పాలకులకు వ్యతిరేకంగా కొట్లాడేవారు శ్రీమంతులు కాదని పేర్కొన్నారు. సమక్క, సారక్క, కాకతీయులు ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాడారని గుర్తుచేశారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్స్

# నిర్మాణంలో రాజీ పడొద్దు

- కోర్ అర్బన్ రీజియన్లో ప్రభుత్వ స్కూల్లో మౌలిక సదుపాయాలు - వాటి కల్పనపైన దృష్టి సారించాలని సీఎం రేవంత్రెడ్డి ఆదేశం - ప్రభుత్వ పాఠశాలలు, కళాశాల్లో బ్రేక్ ఫాస్ట్ స్కీమ్ అమలుపై దృష్టి పెట్టాలని సూచన



కోర్ అర్బన్ రీజియన్లో ప్రభుత్వ స్కూల్స్లో మౌలిక సదుపాయాల కల్పనపైన దృష్టి సారించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి వ్యాఖ్యానించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణంలో రాజీ పడొద్దని స్పష్టం చేశారు.భారతీయ విద్యా భవన్, జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్లల్లో ఉన్న మౌలిక సదుపాయాలు ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఉండాలని సూచించారు.

## పేదలే ఇందిరమ్మ

# ప్రభుత్వం పేటెంట్

- వెలుగుమెట్లలో 2023లో ఇళ్లు కూలగొట్టింది బీఆర్ఎస్ ప్రభుత్వమే - బాధితులకు ఇంటి స్థలం, ఇళ్లు ఇచ్చే బాధ్యత మాది - ప్రభుత్వ ప్రగతిని చూడలేని కేసీఆర్ కో విష ప్రచారం - మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, వివేక్

రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నుంచి ఇప్పటివరకు జరిగిన పార్లమెంటు, ఉప ఎన్నికలు, పంచాయితీరాజ్, మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టడాన్ని జీర్ణించుకోలేక ప్రతిపక్ష బిఆర్ఎస్ నేతలు ప్రభుత్వంపై విషప్రచారం చేస్తున్నారని, దీనికి మరోవైపు బిజేపీ నేతలు వంతపాడుతున్నారని మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకట స్వామి ఆరోపించారు.



2 లో

## విద్యార్థుల ఫీజు బకాయిలు ఇవ్వండి

- ఏడువేల కోట్ల ఫీజుల రియంబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయాలి - ఫీజుల నిధుల విడుదల విషయంలో గత ప్రభుత్వం చేసిన తప్పునే ఈ ప్రభుత్వం కూడా చేస్తుంది - మార్చ్ 16 అసెంబ్లీ సమావేశాలు జరిగే లోపు ఫీజుల బకాయిలు విడుదల చేయాలి - సీఎస్ ను కలిసిన బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్



2 లో

## ఇందిరమ్మ రాజ్యం అంటే పేదల ఇళ్లు కూల్చడమా..

భూదాన్ భూముల్లో నిర్మించిన ఇళ్లను కూల్చడంతో వీధినపడిన నిరుపేదల పక్షాన సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేస్తామని, అసెంబ్లీలోనూ గళం విప్పి ప్రభుత్వంతో కొట్లాడతామని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు.



మాజీ మంత్రి అజయ్కుమార్, ఎంపీ వద్దిరాజు రవిచంద, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్తో కలిసి ఖమ్మం నగరం సమీపంలోని వెలుగుమట్ల రెవెన్యూ పరిధి వినోబా భావేనగర్లో భూదాన్ యజ్ఞ సమితి భూముల్లో కూల్చిన ఇళ్ల శిథిలాలను గురువారం పరిశీలించారు. నిర్వాసితులను పరామర్శించి ఇళ్ల కూల్చివేత తీరును అడిగి తెలుసుకున్నారు.అనంతరం నగరంలోని పునరావాస కేంద్రం అంబేడ్కర్ భవనంలో

## తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీ..

## జీఏడీ ముఖ్యకార్యదర్శిగా రాహుల్ బొజ్జా

తెలంగాణలో భారీగా ఐఏఎస్ అధికారుల బదిలీలు జరిగాయి. మొత్తం 45 మందిని బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. సాధారణ పరిపాలన శాఖ (జీఏడీ) ముఖ్యకార్యదర్శిగా రాహుల్ బొజ్జా నియమితులయ్యారు. బీసీ సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శిగానూ ఆయనకు అదనపు బాధ్యతలు అప్పగించారు. పంచాయతీరాజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సంజయ్‌కుమార్, విపత్తు నిర్వహణ, రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా దాన కిషోర్‌ను నియమించారు. ఫైనాన్స్ అండ్ ప్లానింగ్ విభాగం కార్యదర్శిగా గౌరవ్ ఉప్పల్, దేవాదాయశాఖ కమిషనర్‌గా ఎం.హనుమంతరావు, ప్రజావాణి రాష్ట్ర నోడల్ అధికారిగా డి.దివ్యను ప్రభుత్వం నియమించింది. వీరితో పాటు పలు జిల్లా కలెక్టర్లనూ ప్రభుత్వం బదిలీ చేసింది. యాదాద్రి భువనగిరి కలెక్టర్‌గా అనురాగ్ జయంతిని నియమించింది.

## విండీస్‌తో మ్యాచ్‌కు ప్లాన్.. ఈడెన్‌కి వెళ్లి వేస్తాం



టీ20 ప్రపంచ కప్ సూపర్-8 మ్యాచ్‌లో జింబాబ్వేపై టీమ్‌ఇండియా ఘన విజయంతో సెమీస్ అవకాశాలను సజీవంగా ఉంచుకుంది. తన చివరి మ్యాచ్‌లో (మార్చి 1న) విండీస్‌పై గెలిస్తే సెమీఫైనల్‌కు చేరుకోవడం ఖాయం. ఈ క్రమంలో చెన్నై వేదికగా జింబాబ్వేపై విజయం సాధించిన అనంతరం కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ మాట్లాడాడు. ఏదైనా సరే ఇక్కడితోనే వదిలేసి ముందుకు సాగుతామని.. లీగ్‌లో ఏం జరిగింది? అహ్మదాబాద్‌లో ఏమైందనే దానిపై ఎక్కువగా ఆలోచించమని స్పష్టం చేశాడు. విండీస్‌తో మ్యాచ్ నాటికి అన్నింటిని సరిచేసుకొని సిద్ధంగా ఉంటామని వెల్లడించాడు.“ఈ మ్యాచ్‌కు ముందు మా వీడియో అనలిస్ట్ గతంలో మేం ఆడిన ఇన్నింగ్స్‌లకు సంబంధించి వీడియోలను చూపించాడు. బాగా ఆడిన వాటిని హైలైట్ చేసి మాలో స్ఫూర్తి నింపాడు. మేం పాజిటివ్‌గా ఈ మ్యాచ్ కోసం బరిలోకి దిగాం. ఓ స్పష్టతతో ఇక్కడికి వచ్చాం. టాప్ ఆర్డర్ నుంచి లోయర్ ఆర్డర్ వరకూ ప్రతి ఒక్కరూ కాంట్రిబ్యూషన్ చేయాలనుకున్నాం.

# ఆకలినైనా సహిస్తాం... ఆధిపత్యాన్ని ఒప్పుకోం

**- కాకతీయుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాడిన ఘతన సమక్క, సారక్కలది**
**- గ్రూప్ 1, 2 అధికారుల శిక్షణా శిబిరంలో సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు**
**- టీజీపీఎస్సీ ప్రక్షాళన చేశామని స్పష్టీకరణ**

హైదరాబాద్ : తెలంగాణ ప్రజలు ఆకలినైనా సహిస్తారు కానీ ఆధిపత్యాన్ని స్వీకరించరని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పాలకులకు వ్యతిరేకంగా కొట్లాడేవారు శ్రీమంతులు కాదని పేర్కొన్నారు. సమక్క సారక్క, కాకతీయులు ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాడారని గుర్తుచేశారు. హైదరాబాద్లోని మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో ట్రైనింగ్ పూర్తి చేసుకున్న గ్రూప్1, 2 అధికారుల వెలిడిక్టరీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇందులో 271 మంది గ్రూప్1, 171 మంది గ్రూప్2 అధికారులు, 51 మంది మిలటరీ ఇంజినీరింగ్ సర్వీస్ ఉద్యోగులు ఉన్నారు. టీజీపీఎస్సీని ప్రక్షాళన చేశాం :స్వాతంత్ర్యానంతరం నల్గొండ పార్లమెంటు నుంచి రావి నారాయణరెడ్డి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిచారని అన్నారు. బూర్గుల రామకృష్ణరావు, పీవీ తెలంగాణ నుంచి పార్లమెంట్కు ప్రాతినిధ్యం వహించారన్నారు. గ్రూప్-1 పరీక్షలను నిర్వహించి నియామక పత్రాలను అందిస్తున్నామన్న సీఎం ప్రశ్నాపత్రాలు జిరాక్స్ సెంటర్లలో అమ్మకుండా ప్రభుత్వంచర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ను ప్రక్షాళన చేసి నియామకాలు చేపట్టామన్నారు. హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు అభ్యర్థుల తరపున పోరాటం చేశామని గుర్తుచేశారు. కోర్టుల్లో వాదనలు బలంగా వినిపించామన్న ఆయన రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులను కుటుంబసభ్యులుగా భావిస్తుందన్నారు. న్యాయస్థానాల్లో లిటిగేషన్ పెట్టారు :బాగా చదువుకున్న వాళ్లను టీజీపీఎస్సీలో నియమించామని, అన్ని జాగ్రత్తలు తీసుకుని పరీక్షలు నిర్వహించి ఫలితాలు ప్రకటించినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాలను అమ్ముకున్నామని కోర్టుల్లో లీగల్ లిటిగేషన్ పెట్టారన్న ఆయన రాష్ట్ర ప్రభుత్వం ఒక్క తప్పు కూడాచేయలేదని వివరించారు. తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగులనే రాష్ట్ర ప్రతినిధులుగా భావిస్తోందని, వారి ద్వారానే ప్రభుత్వ పథకాలు అమలు అవుతాయని



చెప్పారు. ఉద్యోగులే తమ కళ్లు, తమ ప్రతినిధులని కొనియాడారు. తాము ఎన్ని పాలసీలు చేసినా దానిని అమలులో ఉద్యోగులే చాలాముఖ్యమన్నారు.ఇదొక ఎమోషన్ : మెకానికల్గా శిక్షణ పూర్తి చేసుకున్న అధికారులను కలవటానికి రాలేదన్న సీఎం ఇదొక భావోద్వేగమని తెలిపారు. చిత్తశుద్ధితో పని చేసి గ్రూప్-1 అధికారులు ఐఏఎస్ లుగా ఎంపిక కావాలని చెప్పారు. ఇందులో నుంచి కొద్దిమందే ఐఎఎస్ ఐపీఎస్లుగా అవుతారని మీపై ఉన్న బాధ్యతను బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. ఉద్యోగులను ఉద్దేశించి మన మూలాలు, నేపథ్యం గుర్తుపెట్టుకుని ప్రజలకు సేవ చేయాలని సూచించారు.మరో ఆరు నెలల్లో హైదరాబాద్కు హార్వర్డ్ : ముందుగానిరుద్యోగుల నుంచి ఉద్యోగులుగా మారిన వారందరూ ఇప్పుడు తల్లిదండ్రులను మంచిగా చూసుకోకపోతే విఫలంగానే భావిస్తానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తల్లిదండ్రులను చూసుకోకపోతే వారి జీతాల నుంచి 10 నుంచి 15 శాతం కోత విధించే పాలసీ రాబోయే అసెంబ్లీలో ప్రవేశపెడతామన్నారు. ఈ మధ్య తాను కూడా హార్వర్డ్ యూనివర్సిటీలో స్టూడెంట్గా వెళ్లానన్న సీఎం ఎంసీహెచ్ఆర్డీ హార్వర్డ్ మధ్య ఎంవోయూ చేస్తానని ప్రకటించారు. మరో ఆరు నెలల్లో హార్వర్డ్ యూనివర్సిటీ ఎంసీ హెచ్ఆర్డీ కి రాబోతుందన్నారు. హార్వర్డ్ను హైదరాబాద్కు తీసుకొచ్చే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందని చెప్పారు.

# పేదలే ఇందిరమ్మ ప్రభుత్వం పేటెంట్

**- వెలుగుమెట్లలో 2023లో ఇళ్లు కూలగొట్టింది బీఆర్ఎస్ ప్రభుత్వమే**
**- బాధితులకు ఇంటిస్థలం, ఇళ్లు ఇచ్చే బాధ్యత మాది**
**- ప్రభుత్వ ప్రగతిని చూడలేని కేసీఆర్ కో విష ప్రచారం**
**- వరుస ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతున్నా మారని బీఆర్ఎస్ వైఖరి కాళేశ్వరం ప్రాజెక్ట్ లో బీఆర్ఎస్ అవినీతికి బిజేపీ సహకారం**
**- కేసీఆర్ అసెంబ్లీకి రావాలి**
**-మంచి సలహాలు సూచనలు ఇవ్వాలి**
**- మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,**

పొన్నం ప్రభాకర్, వివేక్ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నుంచి ఇప్పటివరకు జరిగిన పార్లమెంటు, ఉప ఎన్నికలు, పంచాయితీరాజ్, మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టడాన్ని జీర్ణించుకోలేక ప్రతిపక్ష బిఆర్ఎస్ నేతలు ప్రభుత్వంపై విషప్రచారం చేస్తున్నారని, దీనికి మరోవైపు బిజేపీ నేతలు వంతపాడుతున్నారని మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకట స్వామి ఆరోపించారు. గురువారం సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంపీ బలరాం నాయిక్, రామ సహాయం రఘుమారెడ్డి, ఎమ్మెల్యేలు రాజేందర్ రెడ్డి, మాధవరెడ్డితో కలసి మాట్లాడారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ 2023 జూలై 15న వెలుగుమట్లలో నాటి బిఆర్ఎస్ ప్రభుత్వమే పేదల ఇండ్లను కూలగొట్టించిందని చెబుతూ నాడు కూల్చివేత సంఘటనల ఫోటోలను ప్రదర్శించారు. అంతేగాక వెలుగుమెట్లలో పేదలకు ఇండ్లు తిరిగి కట్టిస్తామని హామీ ఇచ్చి గాలికి వదిలేసింది. కానీ ఇందిరమ్మ ప్రభుత్వం హైకోర్టు ఉత్తర్వులకు అనుగుణంగా అక్కడ అక్రమంగా ఉన్న ఇండ్లను తొలగించడం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు అక్కడ అర్హులైన పేదలకు ఇంటి స్థలం, ఇళ్లు ఇస్తాం. పేదలే ఇందిరమ్మ ప్రభుత్వం పెటెంట్. ఈవిషయంలో నిజంగా పేదలపై బిఆర్ఎస్ బావ మరుదులు, ఫాంహౌస్ లో ఉండి కుట్రలు చేస్తున్న కేసీఆర్ వెంటనే స్పందించి కాళేశ్వరంలో దోచుకున్న, దాచుకున్న సొమ్ములో కొంత భాగాన్ని బయటకు తీసి పేదలకు ఇళ్లు కట్టించి పాప పరిహారం చేసుకోవాలని మంత్రి పొంగులేటి సూచించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ను కాదని కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్ట్ ను చేపట్టి ఎనిమిదవ వింతగా ప్రచారం చేసుకుంది. వారి హయాంలోనే లక్షలాది కోట్ల ప్రాజెక్ట్ కట్టడం, అవినీతి కారణంగా బీటలు వారడం కూడా జరిగింది. నాలుగేళ్లలో168 టిఎమ్సీ నీరు ఇస్తామని చెప్పి దీనిలో 50 టిఎంసీల నీటిని సముద్రం పాలుచేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ బిఆర్ఎస్ కు ఎటీఎం గా మారిందన్న బిజేపీ నేతలు బిఆర్ఎస్ తో చేతులు కలిపారు. జస్టిస్ ఘోష్ కమీషన్ నివేదిక ఇచ్చినా, అసెంబ్లీలో తీర్మానం చేసి సిబిఐకి ఇచ్చినా ఇంతవరకు కేంద్రం కనీస స్పందించలేదు.బిఆర్ఎస్ ప్రభుత్వం గతంలో వదిలేసిన ప్రాజెక్ట్లను మేం పూర్తి చేస్తున్నాం. 16 నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీకి కేసీఆర్, బావ బావమరుదులు వచ్చి మాట్లాడాలి. వారు గతంలో ప్రతిపక్షానికి మాట్లాడే అవకాశం ఇవ్వలేదు.

# హైదరాబాద్లోనే ఢిల్లీ స్థాయి సివిల్స్ కోచింగ్

**- ఎస్సీ, ఎస్టీ సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**
**- ప్రతిభావంతులైన దళిత విద్యార్థులు రాణించాలంటే చదువు ఒక్కటే మార్గం అని వెల్లడి**

ప్రతిభావంతులైన దళిత విద్యార్థులు అన్ని రంగాల్లో సమాన లభించాలంటే చదువు ఒక్కటే మార్గామని ఎస్సీ, ఎస్టీ సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. దళితులకు కార్పొరేట్ స్థాయిలో విద్యాను అందించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నారని మంత్రి తెలిపారు. గురువారం 59 దళిత కులాల సంఘాల నాయకులు లోయర్ ట్యాంక్ బండ్ లోని అంబేద్కర్ భవన్ ను మరియు కాచిగూడ లోని ఎస్సీ హాస్టల్ను సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. హైదరాబాద్ లోని లోయర్ ట్యాంక్ బండ్ అంబేద్కర్ భవన న్ను మోడర్న్ కోచింగ్ హబ్ అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. కొత్త టెక్నాలజీతో డిజిటల్ లైబ్రరీలు..కాచిగూడ హాస్టల్ కాంప్లెక్స్ను రెసిడెన్షియల్ అకాడమిక్ సెంటర్గా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధంచేస్తున్నట్లు మంత్రి తెలిపారు. సివిల్స్ కోచింగ్ కోసం తెలంగాణ విద్యార్థులు ఢిల్లీ బాట పట్టాల్సిన పరిస్థితి ఏర్పాడిందని మంత్రి తెలిపారు. దళిత విద్యార్థులు ఢిల్లీ వంటి ప్రాంతాల్లో కోచింగ్ తీసుకోవడం ఖర్చుతో కూడిన పని కావడంతో ఢిల్లీ స్థాయి సివిల్స్ కోచింగ్ సౌకర్యాలను హైదరాబాద్లోనే అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. రానున్న రోజుల్లో విద్యార్థుల కోసం కొత్త టెక్నాలజీతో డిజిటల్ లైబ్రరీలు, స్మార్ట్ క్లాస్ రూమ్స్ ఏర్పాటు చేయడంతో పాటు అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీ, రిటైర్డ్ సివిల్ సర్వెంట్స్ గెస్ట్ లెక్చర్స్ తీసుకోవడంతో పాటు మాక్ టెస్టులు, ఇంటర్వ్యూ గైడెన్స్, పర్సనాలిటీ డెవలప్మెంట్ పై ప్రత్యేక శ్రద్ధ పెడతామని తెలిపారు. కోచింగ్ తీసుకునే అభ్యర్థుల కోసం హాస్టల్, మెస్, స్టడీ హాల్స్ వంటి పూర్తి సదుపాయాలు కల్పిస్తామని మంత్రి తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు అడ్మిషన్లలో ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుందని మంత్రి తెలిపారు. సివిల్స్, గ్రూఫ్ గ్రూఫ్2 కోచింగ్ కోసం మెరిట్ ఆధారంగా పారదర్శక ఎంపిక విధానం ఉంటుందని మంత్రి తెలిపారు. కోచింగ్ సెంటర్ల ఒక హైదరాబాద్కు మాత్రమే పరిమితం కాకుండా తెలంగాణలోని ప్రతి జిల్లాకు విస్తరించేలా దీర్ఘకాలిక ప్రణాళిక చేస్తామని మంత్రి తెలిపారు. ఆత్మవిశ్వాసం పెంచే విధంగా మార్గదర్శకాలు..ఎస్సీ యువతలో ఆత్మవిశ్వాసం పెంచే విధంగా మార్గదర్శకాలు రూపొందించి ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీల ప్రతినిధిత్వం పెరిగే విధంగా ముందుకు సాగుతామని మంత్రి తెలిపారు. కోచింగ్ సెంటర్లను అకాడమిక్ ఎక్సలెన్స్ సెంటర్స్ తీర్చిదిద్దడానికి కృషి చేస్తామని మంత్రి అన్నారు. తమిళనాడు మోడల్గా అత్యాధునిక సదుపాయాలతో నూతన భవనాలు నిర్మాణం చేస్తామని మంత్రి తెలిపారు. పేద విద్యార్థి నుంచి ఒక మంచి అడ్మినిస్ట్రేటర్గా (పరిపాలకుడిగా) తీర్చిద్దిదాలనే అనే సంకల్పంతో మా ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అలాగే మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు వివిధ దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## పాపం ఒకరిది... ప్రాయశ్చిత్తం మరొకరిది!

చేదు అనుభవాలు నేర్పిన గుణపాఠాలు భవిష్యత్తులో మంచి అడుగులు వేయటానికి తోడ్పడాలని అనుకుంటాం. ఆ అవసరం లేనట్లుగా ఒక వ్యక్తి వ్యవహరిస్తే జరిగే నష్టం పరిమితంగానే ఉంటుంది. కానీ ఒక దేశం అలా వ్యవహరిస్తే జరిగే నష్టం ఇంతాఅంతా అని చెప్పలేం. అందులోనూ అమెరికాలాంటి అగ్రరాజ్యమే అలా ప్రవర్తిస్తే చెల్లించే మూల్యం భారీగా ఉంటుంది. ఇరాన్పై దాడిచేయటానికి, బాంబులు కురిపించటానికి ఆ దేశం చేస్తున్న ప్రయత్నాలు కార్యరూపం దాల్చితే జరిగేది అదే! ఏదో ఒక నెపంతో, ఆధిపత్య దాహంతో యుద్ధాలు చేయటం తన హక్కుగా భావిస్తూ జననష్టం, వనరుల విధ్వంసం, సౌకర్యాల విచ్ఛిన్నం... అనేవి తనకు సంబంధం లేనట్లుగా వ్యవహరించటం అమెరికాకు కొత్తకాదు. వియత్నాం, అఫ్ఘానిస్థాన్, ఇరాక్ల్లో ఒకనాడు జరిగింది అదే! ఇప్పుడు ఇరాన్ వంతువచ్చింది అంతే!

మధ్యప్రాచ్యంలో 1979 నుంచీ ఇరాన్ అమెరికాకు కొరుకరాని కొయ్యగానే ఉంది. అప్పటి నుంచి సందర్భం వచ్చినప్పుడల్లా తిరుగుబాట్లను ఉసిగొల్పటానికి చేయాల్సినదంతా చేసింది. ఇరాన్లో ప్రభుత్వాన్ని కూల్చాల్సిన అవసరం వచ్చిందంటూ అగ్రరాజ్యం ఇప్పుడు మళ్లీ బహిరంగంగా ప్రకటించటమే గాక అందుకు పూర్తిగా సహాయసహకారాలు అందిస్తామని అక్కడి ఆందోళనకారులకు భరోసానూ ఇచ్చింది. ఇజ్రాయెల్తో కలిసి బహిరంగంగా, రహస్యంగా పావులన్నీ కదిపినా ఆశించిన ఫలితం కనపడలేదు. ఇరానీయుల అసంతృప్తి, ఆగ్రహం అక్కడి ప్రభుత్వాన్ని కూలదోసే స్థాయిలో సంఘటితం కాలేదు. అందుకే అణురాగంలో మాటలు తీవ్రమయ్యాయి. తమతో, తమకు నచ్చిన రీతిలో అణు ఒప్పందం చేసుకోకపోతే విధ్వంసం తప్పదనే హెచ్చరికలు ముమ్మరమయ్యాయి. అసలు ఎలాంటి ఒప్పందం కావాలో, దాంట్లో ఏం ఉండాలో ఇంతవరకూ అమెరికా స్పష్టం చేయలేదు. గతంలో చేసుకున్న ఒప్పందంలో లోపాలేమిటో నిర్దిష్టంగా చెప్పనూలేదు. అమెరికాతో సహా చైనా, రష్యా, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీలకు ఆమోదయోగ్యమైన 2015 నాటి ఒప్పందం పనికిరాదంటూ దాన్నుంచి ఏకపక్షంగా వైదొలగుతూ ఆదేశాలు జారీచేసిన డొనాల్డ్ ట్రంప్.. ఇప్పుడు కొత్తదానికి ఇరాన్ ముందుకు రావటం లేదంటూ సైనికదాడికి సర్వసన్నాహాలు చేస్తున్నారు.

2003లో ఇరాక్పై దాడి చేసినట్టే ఇప్పుడు ఇరాన్పైనా చేస్తే ఫలితాలు ఇంకా దారుణంగా ఉండే అవకాశమే ఎక్కువ. ఒకవేళ సైన్యాన్ని ఇరాన్లోకి ప్రత్యక్షంగా నడిపించకుండా అక్కడి మతనాయకత్వాన్ని హతమార్చితే అది ఎటు దారితీస్తుందో ఊహించలేం. షియా ముస్లింల ప్రతిస్పందన ఎట్లా ఉంటుందో, అది ఏ మలుపులు తిరుగుతుందో కచ్చితంగా ఇప్పుడే చెప్పనూలేం. ఇరాక్లో సున్నీలు అధిక సంఖ్యాకులు కారు. కానీ దశాబ్దాలు అధికారంలో వాళ్లే ఉన్నారు. అమెరికా దాడితో ప్రభుత్వ, సైనిక పదవులను కోల్పోయిన సున్నీలను మతప్రాతిపదికమీద సంఘటితం చేసి ఇస్లామిక్ స్టేట్ పేరుతో కొనసాగిన ప్రతిఘటన ఎన్నో జీవితాలను బలితీసుకుంది. ఒకవేళ ఇరాన్లో అలాంటి కీలుబొమ్మ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసినా షియాలనే అందులో కూర్చోపెట్టాలి. ఇరాక్లోలాగా అధికార పీఠాలపైకి సున్నీల స్థానంలో షియాలు వచ్చినట్లు ఇరాన్లో మరోవర్గం వచ్చే అవకాశం లేదు. ఇక ఇరాన్లో అత్యున్నత పదవిలో ఉన్న అలీ ఖమేనేయిని భౌతికంగా లేకుండా చేయటానికి అమెరికా చేసే ఏ ప్రయత్నమైనా మతపరమైన అజెండాతో హింసాత్మక ప్రతిఘటనకు దారితీసే అవకాశం ఉంది. అది ఇరాన్కే పరిమితం కాదు. షియాలు గణనీయసంఖ్యలో ఉన్న అన్ని ప్రాంతాలకూ వ్యాపించే ప్రమాదం ఉంది. ఇరాక్లోనూ, అజర్బైజాన్లోనూ అలజడులు చెలరేగుతాయి. భారత్, పాకిస్థాన్, అఫ్ఘానిస్థాన్లో కూడా షియాలు గణనీయసంఖ్యలోనే ఉన్నారు. ఇతర దేశాలను కూడా కలుపుకొంటే షియాలు 20 నుంచి 25 కోట్ల వరకూ ఉంటారు. బలమైన షియా ఆధిక్య దేశంగా ఇరాన్కు ఎప్పటి నుంచో గుర్తింపు ఉంది. అందుకే ఇరాన్లో ఏం జరిగినా దాని ప్రభావం షియా ప్రజలందరిపైనా ప్రగాఢంగానే ఉండొచ్చు.

అగ్రరాజ్యం చేసే యుద్ధానికి కనీసంగానైనా ఏదో ఒక సమర్థనను తయారుచేసుకోవటం గతంలో ఎంతో కొంత ఉండేది. బిన్లాడెన్కు ఆశ్రయం ఇచ్చారని అఫ్ఘానిస్థాన్పై యుద్ధం మొదలుపెట్టింది. భారీ జనవిధ్వంసక ఆయుధాలను కలిగి ఉన్నదంటూ ఇరాక్పై సేనలను నడిపించారు. ట్రంప్ వచ్చిన తర్వాత సైనిక యుద్ధాలకూ, వాణిజ్య యుద్ధాలకూ ఎటువంటి సమర్థనల అవసరం ఉండటం లేదు. 2015 నాటి అణు ఒప్పందానికి (జాయింట్ కాంప్రిహెన్సివ్ ప్లాన్ ఆఫ్ యాక్షన్) అంగీకరించి దానిలోని షరతులను కచ్చితంగా అమలుచేస్తామని ఇరాన్ హామీ ఇచ్చింది. హామీని ఉల్లంఘిస్తే చర్యలు ఎంత కఠినంగా ఉంటాయో ఇరాన్కూ తెలుసు. ఐక్యరాజ్యసమితి భద్రతామండలిలోని అయిదు దేశాలతో పాటు జర్మనీ కూడా ఒప్పందంలో భాగస్వామిగా ఉంది. 'అణ్వాయుధాలను తయారుచేయటానికి, సంపాదించటానికి ఎటువంటి పరిస్థితుల్లోనూ ప్రయత్నించబోనని ఇరాన్ పునరుద్ఘాటిస్తోంది' అన్న హామీ ఒప్పందం మొదటి పేరాలోనే స్పష్టంగా ఉంది. 15 ఏళ్ల కాలంలో యురేనియం నిల్వలను 98శాతం తగ్గించాలని కూడా ఒప్పందంలో విపులంగా పేర్కొన్నారు. అందులో భాగంగా కొన్ని నిల్వలను ఇరాన్ రష్యాకు తరలించింది. యురేనియం శుద్ధి స్థాయిని 3.67శాతానికి అంగీకరించింది. వైద్య అవసరాలకు ఉపయోగించటానికి కూడా ఈ శాతానికి కొంత మించే యురేనియాన్ని శుద్ధి చేయాలి. యురేనియం శుద్ధి సామర్థ్యాన్ని ఈ స్థాయికి తగ్గించుకున్నాక మళ్లీ మనసు మార్చుకుని అణ్వస్త్రాలు తయారుచేసే మేరకు దాన్ని తీసుకెళ్లాలంటే ఎక్కువ సమయమే పడుతుంది. ఆ లోగానే వ్యవహారాలను పసిగట్టి ఇరాన్ను దారిలోకి తీసుకువచ్చే సామర్థ్యం అగ్రరాజ్యాలకు ఉందని కూడా అప్పట్లో భావించారు. అనుకున్న విధంగా ఒప్పందం అమలుకు వేగంగా అడుగులు పడుతున్న నేపథ్యంలో ఇరాన్పై ఆంక్షలను ఎత్తివేసే క్రమం మొదలైంది. ఆంక్షలతో అన్ని విధాలుగా ఇరాన్ అప్పటికే విపరీతంగా కుంగిపోయింది. వందల బిలియన్ డాలర్ల ఆదాయాన్నీ కోల్పోయింది. 2012--2015 మధ్యలో ఒక్క చమురుపైనే 160 బిలియన్ డాలర్ల రెవెన్యూనీ పోగొట్టుకుంది. ఖాతాలను స్తంభింపచేయటంతో 100 బిలియన్ డాలర్లు విదేశాల్లోనే ఉండిపోయాయి.ఇరాన్తో అమెరికా అణు ఒప్పందం కుదుర్చుకోవటం ఇజ్రాయెల్కు ఏ మాత్రం ఇష్టం లేదు.

# రాష్ట్రం అంతా అవినీతిమయం

కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. మంత్రి కార్యాలయం మొదలు కిందిస్థాయి ఉద్యోగి వరకు రెవెన్యూ శాఖలో అవినీతి రాజ్యమేలుతుందని ఆరోపించారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని అర్బన్ తహసీల్దార్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే హరీష్ రావు ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు జవాబు దారి తనం లేకుండా పోయిందన్నారు. రెవెన్యూ సదస్సుల దరఖాస్తులు బుట్ట దక్కలు చేశారని మండిపడ్డారు. ధరణిలో రిజిస్ట్రేషన్ అయిన వారం రోజుల్లో రైతుకు ద పాసుబుక్ అందిస్తే.. భూభారతి వచ్చిన తర్వాత ఆరు నెలలైనా రైతులకు పాసు బుక్కులు అందించడం లేదని మండిపడ్డారు. అఫిడవిట్ పేరిట సాదా బైనామాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉరివేసిందని మండిపడ్డారు. అధికారంలోకొస్తే సాదా బైనామాను ఉచితంగా అమలు చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను నిండా మంచిదన్నారు. 58,59 పెండింగ్ పెట్టి గోస పెడుతున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో 6 లక్షల 20 వేల మంది రైతులకు సాదా బైనామాలకు పట్టాలు అందించినట్లు గుర్తు చేశారు. రెండో దశలో 9 లక్షల 26 వేల అప్లికేషన్లు వస్తే కోర్టు స్టే మూలంగా పెండింగ్లో పడిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత స్టే వికెట్ అయినప్పటికీ ఆఫిడవిట్ పేరిట సాదా బైనామా అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఉరివేసిందన్నారు.సాదా బైనామాలకు ఉరి, 58,59 పెండింగ్ స్లాట్ క్యాన్సిల్ అయిన వారికి డబ్బులు ఇవ్వకుండా 2 సంవత్సరాలుగా ఆఫీసుల చుట్టూ తిప్పుకుంటున్నారని అన్నారు. నిషేధిత భూములు నచ్చితే సక్రమం నచ్చక పోతే అక్రమం అన్న చందంగా తయారైందన్నారు. కోర్టు హెచ్చరించిన నిషేధిత భూముల వివరాలు ఆన్లైన్ లో ఎందుకు చేయడం లేదని సూటిగా ప్రశ్నించారు. నిషేధిత భూముల వివరాలు అన్ లైన్ చేయాలని డిమాండ్ చేశారు. నిషేధిత భూములు గతంలో 10 శాతం ఉంటే దాదాపు 20 శాతం దాటిందన్నారు. ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికేట్లు ఇవ్వక పోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వెంటనే ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు జారీ చేయాలని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో 26 వేల మంది వీఆర్ఎలను రెగ్యులరైజ్ చేసినట్లు గుర్తు చేశారు.

ఈకాలం THE HONEST TELUGU DAILY
27-02-2026

# ఎమ్మెల్యేచొరువ! ఆదిలాబాద్‌కు ప్రభుత్వ పెద్దల రాక..







- ప్రతిపాదిత ఇండస్ట్రియల్ పార్క్ ప్రాంత పరిశీలన

**ఈకాలం, ఆదిలాబాద్**

ఆదిలాబాద్ జిల్లా సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ చొరవతో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి భోరజ్ మండలంలోని కొర్టా చనాకా ప్రాజెక్ట్ సమీపంలో ప్రతిపాదిత ఇండస్ట్రియల్ పార్క్ ప్రాంతాన్ని గురువారం సందర్శించారు. ముందుగా హెలికాప్టర్ ద్వారా ఏరియల్ సర్వే నిర్వహించి ప్రాజెక్ట్ పరిధిలోని గ్రామాలు, ప్రభుత్వ భూములు, సాగుభూములు, సాగుకు అనర్హ భూముల వివరాలను పరిశీలించారు. ముఖ్యంగా పెన్ గంగా నది సమీప ప్రాంతం పారిశ్రామిక అభివృద్ధికి అత్యంత అనుకూలంగా ఉందని అధికారులు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లాలో 10,000 ఎకరాల ల్యాండ్ బ్యాంక్ సృష్టించేందుకు ప్రణాళిక రూపొందించామని, ఇప్పటికే 6,000 ఎకరాలను గుర్తించామని తెలిపారు. నీరు, విద్యుత్, జాతీయ రహదారి, రైల్వే, ప్రతిపాదిత విమానాశ్రయం వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండటంతో ఈ ప్రాంతం పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రతిపాదిత ఇండస్ట్రియల్ పార్క్ ద్వారా వేలాది ఉద్యోగ అవకాశాలు సృష్టించడం, యువతకు ఉపాధి అవకాశాలు పెంచడం, రైతుల భూముల విలువ పెరగడం, జిల్లా ఆర్థికాభివృద్ధి సాధించడమే ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ గోడం నగేష్, టిజీఐఐసి ఏండి శశంక,జిల్లా కలెక్టర్ రాజర్షి షా,ఎస్పీ అఖిల్ మహాజన్,ఏసీ రెవెన్యూ, ఏసీ లోకల్ బాడీస్ సహా ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో వ్యక్తి మృతి..



కామారెడ్డి జిల్లా బిచ్కుంద గ్రామానికి చెందిన గోనె పీరయ్య వయస్సు: 41 ఇయర్స్ వృతి: గవర్నమెంట్ టీచర్ మద్నూరులోని పెద్దశెక్కర్గ గ్రామ చెరువులో అప్పుల బాధ భరించలేక దూకి ఈతరాక నీరు మింగి చనిపోయాడు. మృతుడి భార్య సుప్రియ గోనె భర్త పీరయ్య తెలిపిన ప్రకారం గత కొన్ని రోజులుగా అప్పుల బాధతో తన భర్త పిల్లలతో తల్లిగారిల్లు అయిన చిన్న శిక్కర్గ గ్రామం ఉంటున్నాం నిన్న తేదీ 25.02.2025 నాడు కంటి మండలం సంగారెడ్డి లోని గవర్నమెంట్ స్కూల్ కి పోతున్నాను తెలిపి ఎంతకీ తిరిగి రానందున మద్నూర్ పిఎస్ నందు భర్త కనబడుట లేదనిఫిర్యాదు మేరకు మద్నూర్ ఎస్సై కేసు నమోదు చేసినారు పెద్ద శిక్కర్గ గ్రామస్థుల సమాచారం మేరకు తెల్సింది చనిపోయింది నా భర్త పి రయ్య అని ఇట్టి విషయం మద్నూర్ ఎస్సై కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# వరిసాగులో ఆధునిక పద్ధతులపై రైతులకు శిక్షణా కార్యక్రమం..



నిజామాబాద్ జిల్లా మెండోరా మండల కేంద్రంలోని స్థానిక రైతువేదికలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరి సాగులో ఆధునిక పద్ధతులపై రైతులకు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణలో డీఎస్ఆర్ (డైరెక్ట్ సీడెడ్ రైస్) విధానం ద్వారా వరి విత్తనాలు విత్తడం, దీనివల్ల రైతులకు రూ. 8000–10000 వరకు ఖర్చు తగ్గడంతో పాటు పంట దిగుబడి కూడా పెరుగుతుందని ట్రైనర్ కావేరి తెలిపారు. ఎరువులు, దుక్కి మందుల వాడకం, కాంప్లెక్స్ ఎరువులలోని నత్రజని, భాస్వరం శాతం, అధిక పెట్టుబడి భారం తగ్గించే విధానాలపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ట్రైనర్ కావేరి, కమ్యూనిటీ ఫెసిలిటేటర్ వంశీ కృష్ణ, జేసీఫ్ రవి, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# అమరవీరుడు సిరిసిగ లక్ష్మణ్ యాదవ్ త్యాగం చిరస్మరణీయం: ఎస్సీ, ఎస్టీ, బీసీ జేఏసీ

జహీరాబాద్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన జహీరాబాద్ ముద్దుబిడ్డ, అమరవీరుడు సిరిసిగ లక్ష్మణ్ యాదవ్ 16వ వర్ధంతి వేడుకలు జహీరాబాద్ మండలం, హోతి (బి) గ్రామంలో ఘనంగా జరిగాయి. ఎస్సీ, ఎస్టీ, బీసీ జహీరాబాద్ తాలూకా జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ముఖ్య అంశాలు:సామాజిక న్యాయం కోసం పోరాటం: ఈ సందర్భంగా జేఏసీ



చైర్మన్ డాక్టర్ పెద్దగొల్ల నారాయణ మాట్లాడుతూ, అమరుల ఆశయ సాధన కోసం, సామాజిక న్యాయం దిశగా నిరంతరం పోరాడుతామని తెలిపారు. విగ్రహాల ఏర్పాటుపై డిమాండ్: తెలంగాణ వచ్చి పదేళ్లవుతున్నా, ప్రభుత్వాలు మారినా.. లక్ష్మణ్ యాదవ్ (హోతి–బి), ఈశాన్ రెడ్డి (బసంత్‌పూర్) ల విగ్రహాలను ఏర్పాటు చేయకపోవడం పట్ల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారిక వేడుకలు నిర్వహించాలి: అమరుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కొండపురం నర్సింలు డిమాండ్ చేశారు. "తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణత్యాగం చేసిన అమరుల సేవలను స్మరించుకోవడం ప్రతి ప్రభుత్వ బాధ్యత. వెంటనే అమరుల విగ్రహాలను ఏర్పాటు చేసి ప్రభుత్వం వారిని గౌరవించాలి." పాల్గొన్న నాయకులు: ఈ కార్యక్రమంలో జేఏసీ గౌరవ అధ్యక్షులు కొండపురం నర్సింలు, ప్రధాన కార్యదర్శి శంకర్ సాగర్, విశ్వనాథ్ యాదవ్, మదినం శివ ప్రసాద్, వడ్డే శేఖర్, బీసీ మైనారిటీ నాయకులు మొహమ్మద్ ఇమ్రాన్, చెన్నబసవ, సంగారెడ్డి, బాలకృష్ణ, దశరథ్ ప్యార్లా, రాజ్ తుముకుంట, రాజీవ్ కుమార్, విజయ్ కుమార్, గొల్ల నర్సింలు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# గద్దర్ విగ్రహ ఆవిష్కరణకు కర పత్రాల విడుదల

- అమర వీరుల స్థూపం వద్ద టీజేఏసి నాయకులు



అచ్చంపేట అమరవీరుల స్థూపం వద్ద గురువారం ఉదయం 11 గంటలకు నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం లోని ప్రజా విప్లవ గద్దర్ విగ్రహ ఆవిష్కరణకు ప్రజాస్వామ్యవాదులందరూ తరలిరావాలని పిలుపునిస్తూ కరపత్రాలను విడుదల చేశారు. టీజేఏసీ రాష్ట్ర నేత శీను మాట్లాడుతూ గద్దర్ విగ్రహ ఆవిష్కరణకు మేధావులు, కళాకారులు, కవులు, రచయితలు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు, ఉద్యోగస్తులు మరియు ఉద్యమ జేఏసీ నాయకులు పార్టీలకు అతీతంగా అందరూ హాజరు అయ్యి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు పాతుకుల శ్రీశైలం , అనిల్ కుమార్, కుంద మల్లికార్జున్, జక్కగోపాల్, నరేష్ యాదవ్, పాండు ,మహబూబ్ అలీ, శ్రీనివాస్, శ్రీనివాస చారి, వెంకటేష్ జహంగీర్, ఖాజా భాయ్, తదితరులు పాల్గొన్నారు.

# వి బి జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలి

- మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని కొనసాగించాలి

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వెంకటేశ్వర్ల భావి, మొల్కమామిడి, అమ్రాబాద్, మన్ననూరు గ్రామాలలో ఉపాధి హామీ కూలీల అని ప్రదేశాలను సందర్శించి వారి సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ మల్లేష్ మాట్లాడారు వి బి జి రాంజీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకురావడం వలన కూలీలకు నష్టం జరుగుతుందని అన్నారు రేపు అమరవాడ మండల కేంద్రంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సదస్సుకు మండలంలో ఉన్న ఉపాధి హామీ కూలీలు పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు సంవత్సరంలో కూలీలకు 200 రోజులు పని కల్పించాలి రోజు 600 రూపాయల కూలి ఇవ్వాలి అని డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం చెబుతున్నట్టుగా 125 రోజుల పని



దినాలు కల్పిస్తున్నామని మోసపు మాటలు చెప్తా ఉన్నారు. 125 రోజులు పని కల్పించాలంటే సంవత్సరంలో మూడు లక్షల కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయించాలని అన్నారు. ప్రస్తుతము కేటాయించిన బడ్జెట్ 95 వేల కోట్లేదని అన్నారు. రేపు జరిగే అమ్రాబాద్ మండల కేంద్రంలో ఉపాధి హామీ కూలీల సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చింతల బాలయ్య, సిపిఎం పార్టీ నాయకులు సుల్తాన్, ఉపాధిహామీ కూలీలు వెంకట్ రెడ్డి, ఎండి జాంగిర్, దుగ్గి లాలమ్మ, బి జంగమ్మ, దశరథ రెడ్డి, వెన్నెల, ఎన్ ఎల్లయ్య గౌడు, రాములు, అమీనా, రామకోటి, సాజిదా బేగం, బిక్కి అలివేల శాంతి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సేంద్రియ వ్యవసాయ శిక్షణ కార్యక్రమం

- ఏఈఓ శివకృష్ణ ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామసభ



ఈరోజు బాణాల గ్రామంలో రైతు వేదిక దగ్గర రైతులకు సేంద్రీయ వ్యవసాయ శిక్షణ కార్యక్రమం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు రైతులు రసాయనిక ఎరువులు వాడి వ్యవసాయం చేస్తున్నారు కాబట్టి వాటి వల్ల జరిగే నష్టాల గురించి వివరించి సహజ వ్యవసాయం పై శిక్షణ దాని యొక్క లాభాల గురించి వివరించారు 70 ఏళ్ల కింది వ్యవసాయం మరియు ఇప్పటి వ్యవసాయం గురించి మధ్య వ్యత్యాసం వివరించి ఆరోగ్య విషయాల గురించి ఆహార కల్తీ గురించి వివరించడం జరిగినది. అదేవిధంగా అందుబాటులో ఉన్న వనరులు ఉపయోగించి సహజ వ్యవసాయం చేయాలని చెప్పారు. రసాయన పురుగుల మందులు తగ్గించి నేల ఆరోగ్యము ను కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ , ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్స్ ,గ్రామ ఏఆర్ శివకృష్ణ వ్యవసాయ శాఖ ఏఈఓ, వ్యవసాయ సంచాలకులు చంద్రశేఖర్ అలాగే గ్రామ ప్రజలు, యువకులు, రైతులు అందరు పాల్గొనడం జరిగింది.
6

# పదవి బాధ్యతలు స్వీకరించిన: జగిత్యాల చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్

- ముఖ్య అతిథిగా హాజరైన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్



జగిత్యాల మున్సిపాలిటీ నూతన చైర్ పర్సన్ గా సమీండ్ల వాణి శ్రీనివాస్ గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమానికి జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ స్పందన ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సమీండ్ల వాణి అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ..జగిత్యాల పట్టణ పారిశుధ్యం పచ్చదనం టౌన్ ప్లానింగ్ ,పట్టణ ప్రధాన సమస్యలపై నూతన పాలకవర్గం దృష్టి సారించాలని అన్నారు. వార్డులో సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకోవాలని అన్నారు. త్వరిత గతిన జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేసుకొని ప్రధాన సమస్యలు,బడ్జెట్ కేటాయింపులపై చర్చించాలని సూచించారు. జగిత్యాల పట్టణ అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జీనత్ పర్వీన్ మున్నా, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, సీనియర్ నాయకులు గట్టు సతీష్, కౌన్సిలర్ లు, అధికారులు పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్..



బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. గురువారం ఇంటర్ సెకండియర్ పరీక్ష కొనసాగగా, విద్యార్థుల హాజరు గురించి కలెక్టర్ ఆరా తీశారు. నిబంధనలకు అనుగుణంగానే పరీక్ష నిర్వహిస్తున్నారా? అని పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి వసతి, ప్రథమ చికిత్స సదుపాయం, ఏ. ఎన్.ఎం, టాయిలెట్స్ అందుబాటులో ఉన్నాయా అని గమనించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలుదజరిపించాలని సూచించారు. పరీక్ష పూర్తయిన వెంటనే ఆన్సర్ షీట్లు తగిన పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రాలకు తరలించాలని, ఎలాంటి కాపీయింగ్ కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకంగా, పక్కాగా పరీక్షలు జరిపించాలని ఆదేశించారు. సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వాచీలు వంటి ఉపకరణాలు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించకూడదని సూచించారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో ఉన్నారు.

# గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో...మెగా వైద్య శిబిరం

**- ఆటో యూనియన్ సేవలు అభినందనీయం: మాజీ మేయర్ కావ్య.**

ఆరోగ్య వైద్య శిబిరాలు ప్రజల ఆరోగ్య రక్షణకు సూచికలని, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ సేవలు శ్లాఘనీయ మనీ జవహర్ నగర్ మాజీ తొలి మేయర్ మేకల కావ్య అన్నారు. ఐకమత్యం ఆటో యూనియన్ ఆధ్వర్యంలో రాంకీ, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ సహకారంతో మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ లో గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ సౌజన్యంతో గురువారం మెగా మెడికల్ క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జవహర్ నగర్ మాజీ మేయర్ మేకల కావ్య హాజరై మాట్లాడుతూ, పేదల నివాసానికి నిలయమైన జవహర్ నగర్ లో ఆరోగ్య శిబిరం నిర్వహించడం ముదా బావమన్నారు. జవహర్ నగర్ లో గరీబోల్లే ఎక్కువగా నివసిస్తున్నారని వారు కనీస అవసరాలకు నోచుకోక ఇబ్బంది పడుతున్నారని, వారి ఆరోగ్య రక్షణ కోసం స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి మరిన్ని ఆరోగ్య వైద్య శిబిరాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. నేడు ప్రజలు ఎక్కువగా



సరైన అవగాహన లేక క్యాన్సర్ బారిన పడుతున్నారని, క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రజలకు సరైన అవగాహన కల్పించి వైద్య శిబిరాల ద్వారా ప్రజలకు సరైన మోటివేషన్ కల్పించి ఆరోగ్య విషయాల పట్ల ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజల ఆరోగ్య సంరక్షణకు రాంకి, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ తదితర సంస్థల కృషి అభినందనీయమన్నారు. జవహర్ నగర్ పరిధిలోని ప్రజలందరూ ఈ హెల్త్ క్యాంపును సద్వినియం చేసుకొని ఆరోగ్య జవహర్ నగర్ కై పాటుపడాలన్నారు. అనంతరం హెల్త్ క్యాంపులో ప్రజలకు ఆరోగ్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆలూరి సంగీత రాజశేఖర్,ఆరోగ్య సిబ్బంది, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షలు

**- భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన పోలీస్ అధికారులు**



జగిత్యాల జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నాయని, పరీక్షల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్ తెలిపారు. పరీక్షలు పారదర్శకంగా, ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రతీ పరీక్షా కేంద్రం వద్ద సిబ్బంది బందోబస్త్, పెట్రోలింగ్ చేస్తూ పరీక్ష ముగిసే వరకు సిబ్బంది విధుల్లో ఉంటారని తెలిపారు. విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని, వారికి అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించడంలో పోలీసు శాఖ సహకరిస్తుందని అన్నారు. పరీక్షా విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# హాజీపూర్ గ్రామంలో అర్ధరాత్రి దొంగల హల్ చల్

**- ఏడు లక్షల నగదు ఆరున్నర తులాల బంగారం చోరీ**



నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండలం హాజీపూర్ గ్రామంలో అర్ధరాత్రి దొంగ హల్చల్ చేశారు. హాజీపూర్ గ్రామానికి చెందిన రెడమోని సైదులు అనే వ్యక్తి ఇంట్లో ఎవరు లేని సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తాళాలు పగలగొట్టి బీరువాలో ఉంచినటువంటి ఏడు లక్షల రూపాయల నగదు మరియు ఆరున్నర తులాల బంగారు ఆభరణాలు అపహరించినట్లుగా బాధితుడు పోలీసులకు తెలిపారు. సుమారు 16 నుంచి 18 లక్షల సొమ్ము పోయిందంటూ బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఈ మేరకు అచ్చంపేట పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలను సేకరించారు. దొంగతనానికి పాల్పడ్డ వారికోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు అచ్చంపేట ఎస్సై సద్దాం హుస్సేన్ పేర్కొన్నారు.

# భద్రాచలంలో రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం



భద్రాచలం పట్టణంలో రోడ్డు భద్రతలో భాగంగా స్థానిక ఫంక్షన్ హాల్‌లో భద్రాచలం పోలీసుల ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ రోడ్డు ప్రమాదాలు నివారించాలంటే వాహనదారులు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగించడం, అధిక వేగం నియంత్రించడం మరియు మద్యం సేవించి వాహనం నడపకూడదని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం సీఐ నాగరాజు, ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతి, టౌన్ ఎస్ఐలు సతీష్, మహిళా ఎస్ఐ విజయ, ట్రాఫిక్ మరియు టౌన్ పోలీస్ సిబ్బంది, ఎంవీఐ అధికారులు పాల్గొన్నారు. లారీ మరియు ఆటో డ్రైవర్లు, ఇతర ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని పోలీసులు తెలిపారు.

# కోహీర్ నూతన మున్సిపల్ పాలకవర్గాన్ని సన్మానించిన టీజీఐడీసీ మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్



ఆర్సి ఇంచార్జ్ జహీరాబాద్ తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ గారిని జహీరాబాద్‌లోని ఆయన నివాసంలో కోహీర్ మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్, వైస్ చైర్మన్ హనన్ జావిద్ మరియు వారి బృందం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గాన్ని మొహమ్మద్ తన్వీర్ గారు ఘనంగా సన్మానించి, వారికి శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కోహీర్ పట్టణ ప్రజలు మీపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పన మరియు పట్టణ సుందరీకరణలో నూతన పాలకవర్గం ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముజఫర్, జమీల్ మరియు ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# శ్రీ కృష్ణ భగవాన్, గరుత్మంతుడి విగ్రహా, ధ్వజస్తంభ ప్రతిష్టాపన

**- ముఖ్య అతిథులుగా పాల్గొననున్న ఎంపీలు, ఎమ్మెల్యేలు**



నాగర్ కర్నూల్ జిల్లా పదర మండల కేంద్రంలో 26వ తేదీన శ్రీ శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ కృష్ణ భగవాన్ మరియు గరుత్మంతుడి విగ్రహా, ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా గా స్థానిక ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ హాజరు అయ్యి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోలాటాలు, భజనలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారని శ్రీ కృష్ణ దేవాలయ ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. అదేవిధంగా యాదవ సంఘం నాయకులు జిఎన్ఆర్ ఆదిత్య స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ యాదమ్మ హలరాజ్, కాశన్న యాదవ్, విద్యాబాలన్ స్కూల్ కరస్పాండెంట్ ఎల్లయ్య తెలిపారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణలో : జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్



జగిత్యాల జిల్లా జగిత్యాల మండలం తక్కల్లపల్లి గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు డా. చంద్రశేఖర్ గౌడ్ ఈ కార్యక్రమంలో గౌడ సంఘ నాయకులు గౌడ సోదరులు తదితరులు పాల్గొన్నారు

# ఝరాసంగం మండల కాంగ్రెస్ పార్టీ పెద్దలు రాచయ్య స్వామి సోదరుని కుమార్తె వివాహ వేడుకలో పాల్గొన్న ప్రజా నాయకులు హనుమంత్ రావు పాటిల్



ఝరాసంగం మండల కేంద్రం వాసవి కల్యాణ మండపం లో రాచయ్య స్వామి సోధరుణి కుమార్తే వివాహ వేడుకలో మాజీ ఓజూ చైర్పర్సన్ మరియూ ఝరాసంగం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హనుమంత్ రావు పాటిల్,మాజీ యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఉదయ్ శంకర్ పాటిల్ మరియు వివిధ గ్రామల సర్పంచ్ లు పెద్ధలు,నాయకులు పాల్గోని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభకాంక్షలు తెలియజేసారు.

# శ్రీ అష్టలక్ష్మి సహిత లక్ష్మీనారాయణ స్వామి బ్రహ్మోత్సవ కార్యక్రమంలో : రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు భోగ శ్రావణి



జగిత్యాల పట్టణంలోని స్థానిక శ్రీ అష్టలక్ష్మి సహిత లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో ఏకాదశ వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమంలో అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్. బోగ శ్రావణి ఈ కార్యక్రమంలో 5వ వార్డ్ కౌన్సిలర్ వేముల శ్రీనివాస్, ఆముద రాజు,సిరిపురం శ్రీనివాస్,గుండేటి సాయి కృష్ణ,నిఖిల్,ముకేష్ మరియు స్థానిక వార్డ్ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కింధొడ్ల మల్లయ్య కుమారుడి వివాహం: హాజరైన మాజీ జెడ్పీ చైర్ పర్సన్ హనుమంతురావు పాటిల్



ఝరాసంగం మండల పరిధిలోని కింధొడ్ల మల్లయ్య కుమారుడి వివాహ వేడుక గురువారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మరియు ఝరాసంగం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హనుమంతరావు పాటిల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కళ్యాణ వేదిక వద్దకు చేరుకున్న ఆయనకు కుటుంబ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం హనుమంతరావు పాటిల్ నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి, వారికి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు:ఎ. భాస్కర్ రెడ్డి (న్యాల్కల్ మండల మాజీ ఉదయ్ శంకర్ పాటిల్ (మాజీ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు) వివిధ గ్రామాల సర్పంచ్‌లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. వధూవరుల కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు ఈ వేడుకలో పాల్గొని నూతన దంపతులను దీవించారు.

22

# ముఖానికి మాస్కు ధరించి మూడు తులాల బంగారం మాయం

ముఖానికి మాస్కులు ధరించి మూడు తులాల పుస్తెలతాడు లాక్కుని వెళ్లిన గుర్తు తెలియని దండుగలు. నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం కేంద్రంలో ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రలోని వినాయక నగర్ కు చెందిన ఏముల లింగవ్వ (65) నిన్న తేదీ :25 /2/2026 రోజున ఇంట్లో ఒక్కరే ఉంటుందని, ఆమె రాత్రి 9 గంటల 30 నిమిషాలకు కాలకృత్యాల కొరకు బయటకు వచ్చిందని, అదే సమయంలో ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు ముఖానికి మాస్కులు ధరించి వారి ఇంటి గోడ పై నుంచి దూకి వచ్చి ఆమె ముఖంపై ఎర్రటి గుడ్డతో మూసి ఆమె మెడలో ఉన్న మూడు తులాల బంగారు పుస్తెల తాడును లాక్కొని వెళ్లారని లింగవ్వ దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ సునీల్ తెలిపారు.


# పోచమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపిన మాజీ జిల్లా పరిషత్ అధ్యక్షురాలు దావ వసంత సురేష్



జగిత్యాల రూరల్ మండలం రఘురాములకోట గ్రామంలో పోచమ్మ తల్లి బోనాల సందర్భంగా పోచమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జగిత్యాల్ జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ఈ సందర్భంగా దావ వసంత మాట్లాడుతూ పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ చల్లగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు హరీష్ అరె రాజన్న అది రెడ్డి అరె శేఖర్ మల్లేశం రాజేందర్ రాజ శేఖర్ రంజిత్ మహేష్ తదితరులు ఉన్నారు.

# మరో లక్ష కు బేరం.. పికేసిన బోర్డు మళ్లీ పెడుతున్నారు...??

నిద్ర నటిస్తున్నారు కార్పొరేషన్ అధికారులు....కార్పోరేట్ వ్యాపారులకు కొమ్ము కాస్తున్న కార్పోరేటర్...కొత్తగూడెం కార్పొరేషన్ 59 వ డివిజన్ లో మరో దందా...?



Eekalam News, printed and published by Devender Nukala, eekalam publications, printed at sunday printing press, h.no.361, bhagyalaxmi colony, medchal malkaj-giri, telangana 500054. Editor : Devender Nukala. eekalamnews@gmail.com, RNI(PRGI) No.TGTEL/25/A3149